## బాలికపై లైంగిక దాడి

జైపూర్, నవంబర్ 11: కాంగ్రెస్ పాలిత రాజస్థాన్‌లో దారుణం చోటు చేసుకుంది. దౌసా జిల్లాలో నాలుగేండ్ల బాలికపై ఓ సబ్ ఇన్‌స్పెక్టర్ లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఇది రాష్ట్ర ప్రజల్ని షాక్‌కు గురి చేసింది. నిందితుడ్ని కఠినంగా శిక్షించాలని స్థానికులు ఆందోళనకు దిగారు. శనివారం పోలీస్ స్టేషన్ ఎదుట నిందితుడు ఎస్‌ఐ భూపేంద్ర సింగ్‌ను గ్రామస్థులు చితకబాదారు. ఎన్నికల విధుల నిమిత్తం గ్రామానికి వచ్చిన సబ్ ఇన్‌స్పెక్టర్ భూపేంద్ర సింగ్ శుక్రవారం మధ్యాహ్నం బాలికను తన గదికి పిలిచి అఘాయిత్యానికి పాల్పడినట్టు బాలిక కుటుంబ సభ్యులు ఆరోపించారు.

# గిరిజన బంధు.. పోడు పట్టాలు

మొదటిపేజీ తరువాయి...

తెలిపారు. శనివారం మేడ్చల్ జిల్లా శామీర్‌పేటలో బీఆర్‌ఎస్ గిరిజన ప్రజాప్రతినిధుల ఆత్మీయ సమ్మేళనంలో హరీశ్‌రావు మాట్లాడారు. తండాలు ఒకప్పుడు ఎట్లుండేవో, ఇప్పుడు ఎట్లున్నాయో అందరూ ఆలోచించాలని అన్నారు. పదేండ్ల క్రితం తండాల దుస్థితి తనకింకా గుర్తున్నదని చెప్పారు. నారాయణఖేడ్, జోగిపేట, అందోల్ వంటి ఏరియాల్లో మూడు, నాలుగు కిలోమీటర్ల నుంచి నీళ్లు తెచ్చుకోవాల్సిన దుస్థితి ఉండేదని గుర్తుచేశారు. నులకమంచంపై పిల్లలకు స్నానం చేయిస్తూ, కింద తాంబాళంలో నీళ్లు పట్టుకుని వాడుకునేంత దుర్భరమైన పరిస్థితులు ఉండేవని అన్నారు. అలాంటి పరిస్థితుల నుంచి ఇంటింటికీ మిషన్ భగీరథ నీళ్లు వచ్చి చేరాయని వెల్లడించారు. గిరిజన బిడ్డలు ఆత్మగౌరవంతో బతకాలని ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశామన్నారు. బంజారాహిల్స్‌లో గిరిజన ఆదివాసీ బిడ్డలు ఆత్మగౌరవంతో బతకాలని బంజారా, ఆదివాసీ భవనాలను కట్టించామని తెలిపారు. విద్య, ఉద్యోగాల్లో 10శాతం రిజర్వేషన్లు ఇచ్చామని వివరించారు. గూడేలకు, తండాలకు త్రీ ఫేజ్ కరెంట్ ఏర్పాటు చేశామని అన్నారు.

### మాటతప్పిన కాంగ్రెస్.. కలలు నెరవేర్చిన కేసీఆర్

మాటతప్పిన కాంగ్రెస్ ఒకవైపు ఉన్నదని, కలలు నెరవేర్చిన కేసీఆర్ మరో వైపు ఉన్నారని.. మరి తండాలు ఎటువైపు ఉంటాయో ఆలోచించాలని హరీశ్‌రావు సూచించారు. తండాలను గ్రామ పంచాయతీలు చేస్తామని 2009లో కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చిందని, మరి చేసిందా? అని ప్రశ్నించారు. సీఎం కేసీఆర్ 3,142 తండాలు, గూడేలను పంచాయతీలుగా చేశారని గుర్తు చేశారు. ఆనాడు తండాలను గ్రామ పంచాయతీలు చేయాలని ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు జరిగాయని తెలిపారు. 50 ఏండ్లు ఉద్యమించినా కాంగ్రెస్ కనికరించలేదని చెప్పారు. 'మా తండాలో మా రాజ్యం' పోరాటంలో తానూ పాల్గొన్నానని వెల్లడించారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే తండాల్లో, గూడేల్లో పాతరోజులు వస్తాయని తెలిపారు.



మేడ్చల్ జిల్లా శామీర్‌పేటలో గిరిజనుల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు. చిత్రంలో మంత్రి సత్యవతి రాథోడ్, ఎంపీ కవిత, మాజీ ఎంపీ సీతారాంనాయక్, రూప్‌సింగ్, కార్పొరేషన్ చైర్మన్లు, ప్రజాప్రతినిధులు

### కేసీఆర్ లేకుంటే మన తండాల్లో మన రాజ్యం వచ్చేదా?

తండాలను గ్రామ పంచాయతీలు చేయాలని దశాబ్దాలుగా ఉద్యమాలు చేశామని, కానీ ఏనాడైనా కాంగ్రెస్ కనికరించిందా? అని రాష్ట్ర గిరిజన శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ ప్రశ్నించారు. కేసీఆర్ సీఎం అయిన వెంటనే తండాలను పంచాయతీలు చేశారని చెప్పారు. కేసీఆర్ లేకుంటే మన తండాల్లో మన రాజ్యం వచ్చేదా? అని అడిగారు. రూ.4 వేల కోట్లతో ప్రతి తండాకు రోడ్లు వేసుకున్నామని చెప్పారు. కుమ్రంభీం, సేవాలాల్ జయంతి, వర్ధంతిని అధికారికంగా జరుపుకుంటున్నామని గుర్తుచేశారు. సమావేశంలో ఎంపీ మాలోత్ కవిత, మాజీ ఎంపీ, ప్రొఫెసర్ సీతారాంనాయక్, జడ్పీ చైర్మన్లు బిందు, రాంచంద్రనాయక్, ట్రైకార్ చైర్మన్ వాల్యానాయక్, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, ప్రజాప్రతినిధులు సూరయ్య, కృష్ణప్రసాద్, లోకిని రాజు, రాజునాయక్, శంకర్‌నాయక్, రమణనాయక్, సంజీవ్‌నాయక్, రూప్‌సింగ్, రవినాయక్, రాంబల్, ఎరుకుల సంఘం అధ్యక్షుడు రాములు, మేయర్ దుర్గాదేవి, రామస్వామి నాయక్, భవాని తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్‌కు ఓటేస్తే మన నీళ్లను కర్ణాటకకు మళ్లిస్తరు

కాంగ్రెస్‌కు ఓటేస్తే మన నీళ్లను కర్ణాటకకు మళ్లిస్తరని, ఐటీ కంపెనీలు, పరిశ్రమలను బెంగళూరుకు తీసుకెళతారని మంత్రి హరీశ్‌రావు తెలిపారు. తెలంగాణ కాంగ్రెస్‌ను కర్ణాటక కాంగ్రెస్ శాసిస్తున్నదని చెప్పారు. టికెట్లు ఇవ్వాలంటే కర్ణాటక వాళ్లు.. ఓటర్లకు డబ్బులు ఇవ్వాలంటే కర్ణాటక కాంగ్రెస్ వాళ్లు.. ప్రచారం కోసం కర్ణాటక సీఎం, ఉప ముఖ్యమంత్రి వస్తున్నారని వెల్లడించారు. రైతు రుణమాఫీ ఇచ్చామని, మిగతా రూ.4 వేల కోట్లు సైతం ఈసీ అనుమతి ఇస్తే వారం, పదిరోజుల్లోనే పూర్తి చేస్తామని తెలిపారు. రైతులకు రుణమాఫీ చేయకుండా కాంగ్రెస్ అడ్డుకుంటున్నదని ఆరోపించారు. కేసీఆర్ మళ్లీ సీఎం అయితేనే తండాలు, గూడేలు మరింత అభివృద్ధి చెందుతాయని వెల్లడించారు. హైదరాబాద్ నడిబొడ్డున నిర్మించినట్టే.. ప్రతి గిరిజన పంచాయతీలో సేవాలాల్, కుమ్రం భీం భవనాలు నిర్మిస్తామని హామీ ఇచ్చారు.

# కాంగ్రెస్‌కు ఓటేస్తే కర్ణాటక పెత్తనం

- ఇప్పటికే వారికి ఊడిగం చేస్తున్న రాష్ట్ర కాంగ్రెస్
- ఎదురించి హక్కులపై కొట్లాడే ధైర్యం ఉన్నదా?
- కృష్ణాజలాలు, ఐటీ వివాదాలు తలెత్తే ప్రమాదం
- టికెట్లు కావాలంటే ఢిల్లీ.. డబ్బుల కోసం కర్ణాటక
- యువ ఓటర్లు వాస్తవాలు గ్రహించాలి
- కేఎల్ వర్సిటీ ఆపిల్ ఇన్నోవేషన్ సెంటర్ ప్రారంభోత్సవంలో మంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్, నవంబర్ 11 (నమస్తే తెలంగాణ)/దుండిగల్: పొరపాటు కాంగ్రెస్‌కు ఓటేస్తే తెలంగాణపై కర్ణాటక పెత్తనం చెలాయిస్తుందని ఆర్థిక, వైద్యారోగ్యశాఖల మంత్రి హరీశ్‌రావు హెచ్చరించారు. ఇప్పటికే రాష్ట్ర కాంగ్రెస్ నేతలు కర్ణాటక నేతలకు ఊడిగం చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికే టికెట్లు కావాలంటే ఢిల్లీ, డబ్బులు కావాలంటే కర్ణాటక అన్నట్టుగా రాష్ట్ర కాంగ్రెస్ నేతల పరిస్థితి తయారైందని ఎద్దేవా చేశారు. ఇది రాష్ట్రానికి ప్రమాదకరమని చెప్పారు. శనివారం ఆయన హైదరాబాద్ బాచుపల్లిలోని కేఎల్ యూనివర్సిటీలో నిర్వహించిన ఆపిల్ ఇన్నోవేషన్ సెంటర్ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. కర్ణాటకలో 5 గంటల కరెంటు ఇవ్వలేని కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ ఏ ముఖం పెట్టుకుని ఇక్కడ ప్రచారం చేస్తున్నారని ప్రశ్నించారు. కర్ణాటకలో నీళ్లు, కరెంటు లేక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, తమ రాష్ట్రాన్ని చక్కదిద్దుకోలేని నేతలు తెలంగాణకు వచ్చి నీతులు చెప్తున్నారని విమర్శించారు. తెలంగాణ కాంగ్రెస్ నాయకులు కర్ణాటక, ఢిల్లీ రిమోట్ కంట్రోల్ మీద ఆధారపడి పనిచేస్తున్నారని, సొంతంగా ప్రచారం చేసుకునే సత్తా కూడా లేదని దుయ్యబట్టారు. 'కృష్ణాజలాలు, ఐటీ వివాదాలు తలెత్తితే మన హక్కులను రాష్ట్ర కాంగ్రెస్ నేతలు కాపాడుతారా? కర్ణాటకను ధిక్కరించే దమ్ము, ధైర్యం ఉన్నదా? కాళ్లు మొక్కేవాళ్లు, అడుగులకు మడుగులు ఒత్తేవాళ్లు తెలంగాణ ప్రయోజనాలను కాపాడుతారా?' అని ప్రశ్నించారు. తెలంగాణ రక్షణ ఒక్క కేసీఆర్ వల్లే సాధ్యమవుతుందని చెప్పారు. ప్రజలు మరోసారి బీఆర్‌ఎస్‌ను ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు.

### అభివృద్ధికే ఓటేయాలి

యువత అభివృద్ధిని నమ్మాలని, రాష్ట్రం ఎవరి చేతుల్లో ఉండాలో ఆలోచించి ఓటు వేయాలని హరీశ్‌రావు పిలుపునిచ్చారు. యువ ఓటర్లు వాస్తవాలను గ్రహించాలని, సోషల్ మీడియా ప్రచారాన్ని నమ్మొద్దని కోరారు. సినీస్టార్ రజినీకాంత్‌కు తెలంగాణ అభివృద్ధి అర్థమైంది కానీ, ఇక్కడి గజినీలకు అర్థం కావడం లేదని వ్యాఖ్యానించారు. బీజేపీ డబుల్ ఇంజిన్ రాష్ట్రాల్లో అభివృద్ధి లేదని, ఆరోగ్యసూచీలో ఉత్తరప్రదేశ్ చివరి స్థానంలో ఉన్నదని విమర్శించారు. సీఎం కేసీఆర్ ఓట్ల కోసం కాకుండా, భవిష్యత్ బతుకులను ఆలోచించి ఎన్నో కార్యక్రమాలు చేపట్టారని, భవిష్యత్ బాగుకోరే ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని కోరారు.

### కేంద్రం, నీతి ఆయోగ్ ప్రశంసలు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పనితీరును కేంద్రం, నీతి ఆయోగ్ పలుమార్లు ప్రశంసించాయని హరీశ్‌రావు గుర్తుచేశారు. 'దేశంలో 24 గంటల నిరంతర కరెంటు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ. ఒకప్పుడు కైకిలి దొరకడంలేదు అనేవాళ్లు. కానిప్పుడు కైకిలోళ్లు దొరకని పరిస్థితి నెలకొన్నది. ధాన్యం ఉత్పత్తిలో పంజాబ్‌ను దాటి తెలంగాణ నంబర్ వన్‌గా ఎదిగింది. ఐటీ ఎగుమతుల్లో బెంగళూరును మించిపోయింది. గూగుల్, అమెజాన్, మైక్రోసాఫ్ట్, యాపిల్, ఫేస్‌బుక్ వంటి సంస్థలు హైదరాబాద్‌లో ఉండటం మనందరికీ గర్వకారణం. గ్రీన్‌కవర్ 7.7% పెరిగింది. సీఎం కేసీఆర్ తీసుకున్న విప్లవాత్మక నిర్ణయాలవల్లే ఇది సాధ్యమైంది' అని వివరించారు. వైద్యవిద్యలో ఇంజినీరింగ్‌లో ఎక్కువగా మహిళలే ప్రవేశాలు పొందుతున్నారని, క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లోను మహిళలు సత్తాచాటుతున్నారని చెప్పారు. రాష్ట్రంలో 2014లో 2,850 ఎంబీబీఎస్ సీట్లుంటే ఇప్పుడు 10 వేలకు చేరాయని, బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ ప్రారంభించడంతో వైద్యం సామాన్యులకు చేరువ అవుతున్నదని తెలిపారు.

# కుట్ర మొదలైందా?

- తెలంగాణ పరిశ్రమలపై కర్ణాటక కాంగ్రెస్ డేగకన్ను?
- బెంగళూరులో 'నాలెడ్జ్ సిటీ' ప్రతిపాదనలు
- 2 వేల ఎకరాల్లో నిర్మిస్తున్నట్టు ప్రకటన
- ఫాక్స్‌కాన్‌కు డీకే లేఖ రాసిన సమయంలోనే సిటీ లీకులు
- హైదరాబాద్ కంపెనీలను తరలించే కుట్రా?

(స్పెషల్ టాస్క్ బ్యూరో)

హైదరాబాద్, నవంబర్ 11 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్ అభివృద్ధిని అడ్డుకొని, ఇక్కడి కంపెనీలను బెంగళూరుకు తరలించుకుపోయేందుకు కర్ణాటక కాంగ్రెస్ కుట్రలకు తెరతీస్తున్నదా? గడిచిన కొద్దిరోజులుగా జరుగుతున్న పరిణామాలు ఈ అనుమానాలకు బలాన్ని చేకూరుస్తున్నాయి. తెలంగాణలోని కంపెనీలను బెంగళూరుకు రావాల్సిందిగా కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ ఆయా కంపెనీల ప్రతినిధులకు లేఖలు రాసినట్టు ఇటీవల జాతీయ మీడియాలో, కర్ణాటక పత్రికల్లో పలు కథనాలు వెలువడ్డాయి. హైదరాబాద్‌లోని ఫాక్స్‌కాన్ కంపెనీని బెంగళూరుకు రప్పించేందుకు ఆ కంపెనీ సీఈవోకు డీకే స్వయంగా లేఖ రాశారన్న ఆరోపణలు సంచలనమయ్యాయి. బెంగళూరు శివారులో 2వేల ఎకరాల్లో నాలెడ్జ్ సిటీని నిర్మించి, కంపెనీలను రప్పించనున్నట్టు సిద్ధరామయ్య సర్కారు ప్రకటించింది. బ్లూప్రింట్ కూడా సిద్ధమైనట్టు వెల్లడించింది.

### హడావుడి అందుకేనా?

గుజరాత్‌లో గిఫ్ట్ సిటీ పేరిట కొత్త నగరాన్ని ఏర్పాటుచేస్తున్నారు. గిఫ్ట్ సిటీ ఆలోచన పురుడుపోసుకొన్న ఎనిమిదేండ్ల తర్వాతే సిటీని నిర్మిస్తున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది. ఈ మధ్యకాలంలో ప్రణాళిక, ప్రతిపాదనలు, చర్చలు, సాధ్యాసాధ్యాలను బేరీజు వేసుకొన్నాకే.. బ్లూప్రింట్‌ను విడుదల చేశారు. బెంగళూరులో ఏర్పాటు చేయాలనుకొంటున్న నాలెడ్జ్ సిటీ విషయంలో ఐదారు వారాల వ్యవధిలోనే హడావుడిగా ప్రకటన విడుదల చేశారు. బ్లూప్రింట్‌ను నెల వ్యవధిలోనే తయారుచేయడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నాలెడ్జ్ సిటీ ఏర్పాటుపై తొలిసారిగా లీకులు వచ్చిన సమయంలోనే.. అంటే గత సెప్టెంబర్‌లోనే తెలంగాణలోని ఫాక్స్‌కాన్‌కు డీకే లేఖ రాసినట్టు సోషల్‌మీడియాలో ప్రచారమైన లెటర్‌ను బట్టి అర్థమవుతున్నది. తెలంగాణలో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారానికి మొత్తం ఫండింగ్ కర్ణాటక నుంచే వెళ్లిందని, దానికి ప్రతిగా ఇక్కడి కంపెనీలను కర్ణాటకకు తరలించడానికి డీల్ కుదిరిందని సోషల్‌మీడియాలో ఇటీవల తీవ్రస్థాయిలో చర్చ జరిగింది. ఇప్పుడు నాలెడ్జ్ సిటీపై హడావుడి ప్రకటన చూశాక.. డీల్ వార్తలు నిజమేనన్న వాదనలు బలపడుతున్నాయి.

### ఏమిటీ నాలెడ్జ్ సిటీ?

దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న ప్రైవేట్ కంపెనీలు, పరిశ్రమలు, పరిశోధన కేంద్రాలు, దవాఖానలు, వర్సిటీలను రప్పించడానికి బెంగళూరుకు 60 కిలోమీటర్ల దూరంలో 2 వేల కిలోమీటర్ల విస్తీర్ణంలో నాలెడ్జ్, హెల్త్‌కేర్, ఇన్నోవేషన్, రీసెర్చ్ సిటీ (కేహెచ్‌ఐఆర్ సిటీ–నాలెడ్జ్ సిటీ) పేరిట కర్ణాటక సర్కారు ఈ సిటీని నిర్మించేందుకు సమాయత్తమైంది. రూ. 40 వేల కోట్ల పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ఈ సిటీని నిర్మిస్తున్నట్టు చెప్పుకొచ్చింది. ఒకవేళ సిటీ నిర్మాణం పూర్తయ్యి కంపెనీలు కొలువుదీరితే 80 వేల మందికి కొత్తగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని ప్రభుత్వపెద్దలు చెప్తున్నారు. ఐటీ, మెడికల్ టూరిజంలో బెంగళూరును అగ్రగామిగా కొనసాగించడానికే నాలెడ్జ్ సిటీని తీసుకొస్తున్నట్టు పరిశ్రమల మంత్రి ఎంబీ పాటిల్ తెలిపారు. సిటీ నిర్మాణం పూర్తైతే, రాష్ట్ర జీడీపీకి రూ. లక్ష కోట్లు అదనంగా సమకూరుతాయని పేర్కొన్నారు.

# 4,798 మంది అభ్యర్థుల నామినేషన్లు

హైదరాబాద్, నవంబర్ 11 (నమస్తే తెలంగాణ): అసెంబ్లీ ఎన్నికలకు మొత్తం 4,798 మంది నామినేషన్లు సమర్పించారు. గజ్వేల్ నుంచి అత్యధికంగా 145 మంది, తర్వాత మేడ్చల్‌లో 116 మంది నామినేషన్లు దాఖలు చేశారు. అతి తక్కువగా నారాయణపేట నుంచి 13 మంది, తర్వాత వైరా, మక్తల్ నుంచి 19 మంది చొప్పున నామినేషన్ వేశారు. కామారెడ్డిలో 92, ఎల్బీనగర్ 77, మునుగోడు 74, సూర్యాపేట 68, మిర్యాలగూడ 67, సిద్దిపేటలో 62 మంది నామినేషన్లు వేశారు. శుక్రవారంతో నామినేషన్ల ప్రక్రియ ముగిసింది. సోమవారం నామినేషన్లను పరిశీలించనున్నారు. 15 వరకు నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ ఉంటుంది. ఉమ్మడి జిల్లాలవారీగా చూస్తే హైదరాబాద్‌లో 438, నల్లగొండలో 428, ఖమ్మంలో 283, ఆదిలాబాద్‌లో 208, నిజామాబాద్ జిల్లాలో 236 నామినేషన్లు దాఖలు చేశారు.

**Format C-7**
**(for Political parties to publish in the Newspapers, Social Media, Platforms & Website of the party)**

**Information regarding individiuals with pending criminal cases, who have been selected as candidates, along with the reasons for such selection, as also as to why other invididuals without criminal antecedents could not be selected as candidates.**

**(As per the Commission's directions issued in pursuance of the Order dated 13-02-2020 of the Hon'ble Supreme Court in contempt petition(C) no.2192 of 2018 in WP(C) no.536 of 2011)**

Name of Political Party : **BHARAT RASHTRA SAMITHI**
*Name of the Election : **GENERAL ELECTIONS TO TELANGANA LEGISLATIVE ASSEMBLY-2023**
Name of State/~~UT~~ : **TELANGANA STATE**
**(1) Name of the Constituency: 58-MALAKPET**
**Name of the Candidate: SRI T.AJEET REDDY**

| Sl.No. | | | |
|---|---|---|---|
| 1. | Criminal antecedents | | |
| | a. | Nature of Offences | U/s.171(H) of IPC<br>The complainant given by MK Rajasekhar, Asst.Training Officer Department of Employment and training Hyderabad and attached to flying squad team of 58 Malakpet Constituency, Hyderabad in view of forth coming elections for TS, Telangana Legislative Assembly, stated that on 06.11.2023 he along with his team attending the duty from 14.00 hrs to 22.00 hrs and he was allotted Malakpet Division. At about 19.45hrs while he along with FST Team, including Video grapher moving in the locality of malakpet area got a call from Tirupathi Sub-inspector of police chaderghat and informed that Teegala Ajeeth Reddy, Contesting candidate of Bharat Rashtra Samithi Party distributing the pamphlets without mentioning the number of copies on it. Immediately he along with his team reached that spot and noticed the gathering more than 40 members were attending the Padayatra of Sri.Teegala Ajeeth Reddy, Contesting candidate of BRS Party of Malakpet Constituency.<br>The said person obtained permission for it from 07.00 to 22.00hrs from the concerned Returning Officer. It is to submit that on there observation the above said person is distributing the pamphlets without mentioning the number of copies on it which is comes under violation of Model Code of Conduct Rules. They videographed the same with the assistance of Private Videographer Sameer Mirza. Hence he come to Chaderghat Police Station for lodge the complaint with a request to take necessary action against Teegala Ajeeth Reddy contesting candidate of BRS Party, Malakpet Constituency as per law for violating the Model Code Conduct Rules. |
| | b. | Case No. | 418/2023<br>P.S.Chaderghat |
| | c. | Name of the Court | Cr.No:418/2023 Hon'ble VIII Addl.Chief Metropolitan Magistrate at Nampally |
| | d. | Whether charges have been framed or not (Yes/No) | -No- |
| | e. | Date of Conviction, if any | -NA- |
| | f. | Details of Punishment undergone, if any | -NA- |
| | g. | Any other information required to be given | -NA- |
| 2. | The reasons for the selection of the candidate. Selection shall be with reference to the qualifications, achievements and merit of the candidate, and not mere "Winnibility" at the polls (no more than 100 words) | | The competent body of the Bharat Rashtra Samithi Party which is invested with the responsibility of selecting the candidates for the General Elections to the Telangana State Legislative Assembly-2023 has gone into the merits and demerits of the candidates and found his candidature as opt and suitable for the following reasons:<br>The above candidate is loyal to the party and unwavering in taking forward the programs of the leadership. His experience in the public life is commendable and he represents all sections of the Telangana Society. Apart from being that he is well educated and held several positions in the society. The competent body has gone into the allegations on him and assessed the gravity of the cases and felt that these cases are bereft of any merit. For the above reasons, the party came to the conclusion that the selected candidate is proper and appropriate candidate in the General Elections to the Telangana Legislative Assembly-2023 to represent the people and become responsible for hostolic development of the Telangana State. |
| 3. | Reasons as to why other individuals without criminal antecedents could not be selected as candidates(not more than 100 words) | | The reasons which are explained in para number two above are equally applicable to this answer as far as the desirability of the selection of candidate when compared with other aspirants without criminal antecedents. Besides that it is important to not here that the party has assessed various other aspirant who does not have any criminal cases on them and found they are nowhere near to the factors for which the party selected the candidate herein above. |

**Sd/- Signature of the Officer bearer of the Political Party**
**Name and Designation: SOMA BHARATH KUMAR**
**General Secretary**
**BHARAT RASHTRA SAMITHI**
**Telangana Bhavan, Road No.10, Banjara Hills, Hyderabad-500 034.**

**దక్షిణ మధ్య రైల్వే**
Follow us on @SCRailwayindia
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.

**ఇ–టెండరు కోరుతూ ప్రకటన (http://ireps.gov.in ద్వారా)**
PUB/1233

దిగువ పనుల కొరకు భారత రాష్ట్రపతి తరపున Dy.CEE/GS/SC, సికింద్రాబాద్‌వారు సింగిల్ ప్యాకెట్ టెండరింగ్ విధానంలో ఇ–టెండరు కోరుతున్నారు.

క్ర.సం.01 **NIT No.** CE-29-GSU-ELEC-06-2023-24 **పని పేరు:** టెండరు నం. CE-29-GSU-ELEC-06-2023-24, తేది: 08-11-2023. 1. వాడి ఎండ్ వైపుగా C.C.L లైన్‌కు తాండూర్ స్టేషన్ వద్ద Y- కనెక్టివిటీ ఏర్పాటు- TRD అరేంజ్‌మెంట్లు. 2. VKB-PRLI సెక్షన్‌లో వికారాబాద్- సదాశివపేట రోడ్ స్టేషన్ల మధ్య ఎర్రవల్లి న్యూ క్రాసింగ్ స్టేషన్ వద్ద ప్రతిపాదిత యార్డ్ అరేంజ్‌మెంట్లు- TRD అరేంజ్‌మెంట్లు. 3. VKB-PRLI సెక్షన్- VKB-SSPD రోడ్ మధ్య ప్రతిపాదిత న్యూ క్రాసింగ్ స్టేషన్-ఎలక్ట్రికల్ అరేంజ్‌మెంట్లు. 4. తాండూర్-వాడి ఎండ్ వైపుగా CCL లైన్‌కు తాండూర్ స్టేషన్ వద్ద Y కనెక్టివిటీ ఏర్పాటు- ఎలక్ట్రికల్ అరేంజ్‌మెంట్లు. **టెండరు వ్యయం: రూ.** 46751828.36/- **పూర్తి చేయు కాలం:** 12 నెలలు, **ముగింపు తేది:** 30-11-2023న 15.00గం.

1) బిడ్ డాక్యుమెంటు మరియు ఇతర వివరాల కొరకు దయచేసి వెబ్‌సైట్ http://ireps.gov.in కు లాగిన్ కండి.
2) టెండరుదార్లు ఇ–టెండరింగ్ ద్వారా మాత్రమే పాల్గొనవలెను మరియు మ్యాన్యువల్ ఆఫర్లు పరిశీలించబడవు.
3) బయానా వ్యయాన్ని ఆన్‌లైన్ చెల్లింపుల ద్వారా మాత్రమే చెల్లించాల్సిందిగా కాగోరు టెండరుదారులందరు కోరబడుచున్నారు.
4) ఏ కారణాలు తెలుపకుండా టెండరును రద్దుచేయు హక్కు రైల్వేకు కలదు.
5) GSTIN ఐడెంటిఫికేషన్ నెం.లు పొందవల్సిందిగా మరియు తమ ఆఫర్లతో పాటు దాఖలు చేయవల్సిందిగా కాగోరు టెండరుదారులందరు కోరబడుచున్నారు
6) టెండరు దాఖలుచేయు కాలవ్యవధి యొక్క ప్రారంభ తేదీ వరకు టెండరుదారు ఏదేని సవరణల (ఆన్‌లైన్‌పై మాత్రమే జారీచెయ్యబడును) కొరకు గమనించగలరు.

**డిప్యూటీ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజినీర్ /GS/ సికింద్రాబాద్**

**T.No.Nos. C/E-29/Elec/M/SC/34/ REV/OT/2023-24 తేది: 09-11-2023**
PUB1234

దిగువ ఇవ్వబడిన పని కొరకు 30-11-2023న 15.00 గంటల వరకు భారత రాష్ట్రపతి తరపున దిగువ సంతకందారు ఇ–టెండరు కోరుతున్నారు.

క్ర.సం.01 **ఇ–టెండరు నం.:** etender No. C/E-29/Elec/ M/SC/ 34/REV/ OT/ 2023-24 etender No. E-M-SC-34-OT-2023- 24. **పని పేరు:** సికింద్రాబాద్ డివిజన్–ఎలక్ట్రికల్ మెయింటెనెన్స్ డిపార్ట్‌మెంట్: AC/SC డిపో యొక్క గరీబ్‌రథ్ టైపు AC కోచ్‌లు మరియు పవర్ కార్స్ కొరకు టైపు IIIతో టైపు I యొక్క 750V ఎండ్ వాల్ జంక్షన్ బాక్స్‌ల రీప్లేస్‌మెంట్ కొరకు ప్రతిపాదన. **టెండరు విలువ:** రూ. 1754896.00. **బయానా:** రూ. 35100.00. CTF: రూ. 0.00, **పూర్తి చేయు కాలం:** 45 రోజులు

**సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్ (M)/ సికింద్రాబాద్**

**టెండరు ప్రకటన నం. 15/WWS/ RYPS/2023-24, తేది: 09-11-2023**
PUB1235

భారత రాష్ట్రపతి తరపున ప్రొడక్షన్ ఇంజినీర్/ RYPS, దక్షిణ మధ్య రైల్వే, వేగన్ వర్క్‌షాప్, గుంటుపల్లి–521241 వారు ఇ–టెండరు కోరుతున్నారు.

క్ర.సం.:1 **టెండరు నం.** GR/M/207/CBC/15/ 2023.**వివరణ:** 2 సంవత్సరాల కాలవ్యవధి కొరకు CBC సెక్షన్‌కు కాంపొనెంట్స్ యొక్క CBC డ్రాపింగ్ మరియు రవాణా. **పరిమాణం:** 14,580 వేగన్లు. **పూర్తి చేయు కాలం:** 24 నెలలు, **టెండరు విలువ:** రూ. 87,41,602.75 (ఎనభై ఏడు లక్షల నలభై ఒక్క వేల ఆరు వందల రెండు రూపాయల డెబ్బై ఐదు పైసలు మాత్రమే) **డిపాజిట్ చేయవలసిన బయానా:** రూ. 1,74,800 (ఒక లక్ష డెబ్బై నాలుగు వేల ఎనిమిది వందల రూపాయలు మాత్రమే). **టెండరు డాక్యుమెంట్ ధర:** ఉచితం, **ఆఫర్ చెల్లుబాటు:** తెరుచు తేదీ నుండి 60 రోజులు. **టెండరు రకం:** IRGCC-2022 ద్వారా అమలు చేయబడే వర్క్స్ టెండరు. **టెండరింగ్ విధానం:** ఓపెన్ టెండరు- సింగిల్ ప్యాకెట్. **ఇదే తరహా స్వభావం గల పని:** వర్తిస్తుంది. **బిడ్ ముగింపు తేది, సమయం:** 04-12-2023న 15.00 గంటలు, **బిడ్ తెరుచు తేదీ, సమయం:** 04-12-2023 15.15 గం. **టెండరు డాక్యుమెంట్ మరియు సవరణ:** టెండరు డాక్యుమెంట్ మరియు ఏవేని మార్పులు/ సవరణల కొరకు వెబ్‌సైట్: http://www. ireps.gov.in దర్శించండి.

**ప్రొడక్షన్ ఇంజినీర్, WWS/ గుంటుపల్లి**

**టెండరు ప్రకటన నం. NED/ E-(GS-14 to 17)/ 2023-24 తేది: 08-11-2023**
PUB1236

దిగువ ఇ–టెండర్లు @ www.ireps.gov.in కొరకు ఆఫర్లు కోరుతున్నవి.

క్ర.సం.01 **టెండరు నం:** NED/E-GS-14/2023-24 **పని పేరు:** అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ (ABSS) క్రింద నాందేడ్ డివిజన్‌లో ఎలక్ట్రికల్ వసతుల యొక్క అభివృద్ధి/ స్థాయి పెంపుదల క్రింద 10 స్టేషన్ల వద్ద 13 ప్యాసింజర్ లిఫ్టులు కొరకు విద్యుత్ సరఫరా అరేంజ్‌మెంట్ల ఏర్పాటు. **సుమారు వ్యయం:** రూ. 61,57,494/-, **బిడ్ సెక్యూరిటీ:** రూ. 1,23,200/-, **ఆఫర్ చెల్లుబాటు:** 60 రోజులు, **పూర్తి చేయు కాలం:** 9 నెలలు, **లభ్యత:** నాందేడ్ డివిజన్ అడ్మినిస్ట్రేషన్ పరిధిలో www. ireps. gov.in, **ముగింపు తేది మరియు సమయం:** 01-12-2023న 15.00 గం.

క్ర.సం.02 **టెండరు నం:** NED/E-GS-15/2023-24 **పని పేరు:** అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ (ABSS) క్రింద నాందేడ్ డివిజన్‌లో పర్భని స్టేషన్ వద్ద ఎలక్ట్రికల్ వసతుల యొక్క అభివృద్ధి/ స్థాయి పెంపుదల క్రింద 02 నెం.లు ఎస్కలేటర్ల సరఫరా మరియు సమగ్ర నిర్వహణ ప్రొవిజన్. **సుమారు వ్యయం:** రూ. 1,65,31,696/-, **బిడ్ సెక్యూరిటీ:** రూ. 2,32,700/-, **ఆఫర్ చెల్లుబాటు:** 60 రోజులు, **పూర్తి చేయు కాలం:** 9 నెలలు, **లభ్యత:** నాందేడ్ డివిజన్ అడ్మినిస్ట్రేషన్ పరిధిలో www. ireps. gov.in, **ముగింపు తేది మరియు సమయం:** 01-12-2023న 15.00 గం.

క్ర.సం.03 **టెండరు నం:** NED/E-GS-16/2023-24 **పని పేరు:** అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ (ABSS) పరిధిలో నాందేడ్ డివిజన్, పర్భని స్టేషన్ వద్ద ఎలక్ట్రికల్ వసతుల అభివృద్ధి/ స్థాయి పెంపుదల క్రింద 2 నెలల ఎస్కలేటర్లు ఏర్పాటు చేయుట- ఎలక్ట్రికల్ ఏర్పాట్లు. **సుమారు వ్యయం:** రూ. 6,46,167/-, **బిడ్ సెక్యూరిటీ:** రూ. 12,900/-, **ఆఫర్ చెల్లుబాటు:** 60 రోజులు, **పూర్తి చేయు కాలం:** 9 నెలలు, **లభ్యత:** నాందేడ్ డివిజన్ అడ్మినిస్ట్రేషన్ పరిధిలో www. ireps. gov.in, **ముగింపు తేది మరియు సమయం:** 01-12-2023న 15.00 గం.

క్ర.సం.04 **టెండరు నం:** NED/E-GS-17/2023-24 **పని పేరు:** నాందేడ్ డివిజన్- బద్నాపూర్ మరియు జల్నా స్టేషన్ల మధ్య KM No. 159/2-3 వద్ద 33KV HT లైన్ షిఫ్టింగ్ ప్రొవిజన్. **సుమారు వ్యయం:** రూ. 14,04,433/-, **బిడ్ సెక్యూరిటీ:** రూ. 28,100/-, **ఆఫర్ చెల్లుబాటు:** 60 రోజులు, **పూర్తి చేయు కాలం:** 2 నెలలు, **లభ్యత:** నాందేడ్ డివిజన్ అడ్మినిస్ట్రేషన్ పరిధిలో www. ireps. gov.in, **ముగింపు తేది మరియు సమయం:** 01-12-2023న 15.00 గం.

టెండరు డాక్యుమెంట్, అర్హత ప్రమాణాలు, ప్రత్యేక నిబంధనల వివరాలు మొదలగు వాటి కొరకు పైన తెలిపిన విధంగా మా వెబ్‌సైట్ చూడగలరు. ఆఫర్ దాఖలుకు ముందు ఆన్‌లైన్‌లో ప్రచురించబడిన ఏదేని సవరణ కొరకు చూడగలరు.

**డివిజనల్ రైల్వే మేనేజర్ (ఎలక్ట్రికల్), నాందేడ్**
A1698

**తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in దర్శించండి**

**దక్షిణ మధ్య రైల్వే**
Follow us on @SCRailwayindia ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.

**నోటిఫికేషన్**
PUB/1245

దిగువ తెలిపిన ప్రకారం SSE కేటగిరీ కొరకు దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ డివిజన్‌లో గతి శక్తి యూనిట్ కొరకు నెలవారీ పారితోషికం ప్రాతిపదికన రీ–ఎంగేజ్‌మెంట్ కొరకు రిటైర్డ్ రైల్వే ఉద్యోగుల నుండి దరఖాస్తులు కోరబడుతున్నవి.

| క్ర.సం. | డిపార్ట్‌మెంట్ | కేటగిరి | సిబ్బంది సంఖ్య | మొత్తం |
|---|---|---|---|---|
| 1 | ఇంజినీరింగ్ డిపార్ట్‌మెంట్ | SSE/ డ్రాయింగ్ | 01 | 04 |
| | | SSE/ వర్క్స్ | 03 | |
| 2 | ఎలక్ట్రికల్ డిపార్ట్‌మెంట్ | SSE/ డ్రాయింగ్ | 01 | 04 |
| | | SSE/Genl | 01 | |
| | | SSE/TRD | 02 | |
| 3 | S & T | OS | 01 | 04 |
| | | SSE/ డ్రాయింగ్ | 02 | |
| | | SSE/ సిగ్నల్ | 01 | |
| | | మొత్తం | | 12 |

సవివరమైన నోటిఫికేషన్ www.scr.indianrailways.gov.in>Aboutus> Divisions> secunderabad>personnel>Notifications and Resultsలో లభిస్తాయి.
దరఖాస్తులను **https://cutty.ly/GSUSCSCR** ద్వారా దాఖలు చేయవచ్చును.
దరఖాస్తు చివరి తేది: 20-11-2023
ఆన్‌లైన్ దరఖాస్తులు మాత్రమే అంగీకరించబడతాయి

A1717
**సీనియర్ డివిజనల్ పర్సనల్ ఆఫీసర్, సికింద్రాబాద్**